
ప్రజాశక్తి

మంగళవారం 29 అక్టోబర్ 2024

5





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

రక్తదానం గొప్పది : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు:తాము చేసే దానాలకంటే రక్తదానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, రక్తదానం అంటే ప్రాణదానంతో సమానమని నేటి యువత దీనిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్‌పి. జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 760 యూనిట్ ల రక్త సేకరణ అయిందన్నారు. రక్త దానం చేయడానికి ముందుకు వచ్చిన పోలీసు సిబ్బంది, అధికారులకు ఆయన అభి నందనలు తెలిపారు. జిల్లా అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, పిహెచ్‌పి అసోసియేషన్ జిల్లా పిహెచ్‌పి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, అసోయేషన్ సభ్యులు , పోలీస్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ అఖిలేష్, పి.అశ్విన్ కుమార్ ఉన్నారు.



కృష్ణపట్నంపోర్టులో ప్రత్యేక రాజ్యం..!

- ◆సిఇఒ నియంతపోకడలు
- ◆సామాన్య ప్రజలకు నో ఎంట్రీ
- ◆అడుగడుగునా ఆంక్షలు
- ◆సిఇఒపై సోమిరెడ్డి ఆగ్రహం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఆసియాలోనే అతిపెద్ద కృష్ణపట్నం పోర్టుతో నెల్లూరు జిల్లాకు ఒకప్పుడు పేరు వచ్చింది. ప్రభుత్వం, ప్రజలు తమ సొంత భూములు పోర్టు నిర్మాణం కోసం ఇచ్చారు. తమ పిల్లలకు ఉద్యోగాలు, ఉపాధి వస్తుందని ఆశపడ్డారు. నవయుగ కంపెనీ ఆధ్వర్యంలో తొలుత వేగంగా అభివృద్ధి సాధించింది. కొన్ని పరిశ్రమలు వచ్చాయి. వేలాది మంది నిరుద్యోగయువతకు ఉద్యోగం,ఉపాధి కల్పించారు. 2020 అక్టోబర్‌లో అదాని పోర్టులో మకాం వేసిన తర్వాత ఇక్కడ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. కంటైనర్ టెర్మినల్‌ను మూతవేశారు. పది వేల మంది కార్మికులు పనులు కోల్పోయారు. తమ కళ్ల ముందు ఎంతో వైభవంగా నిలిచిన పోర్టు ఇప్పుడు ప్రత్యేక రాజ్యంగా మారుతోంది. పోర్టు సిఇఒగా గుజరాత్‌కు చెందిన జగదీష్ పటేల్ రెండు నెలల క్రితం బాధ్యతలు తీసుకున్నారు. అప్పటి నుంచి పోర్టులో ప్రజాప్రతినిధులు, కార్మిక నాయకులు, సామాన్యప్రజలు అడుగుపెట్టాల ంటనే అనేక ఆంక్షలు పెడుతున్నారు. పోర్టు ఓ ప్రత్యేక సామ్రాజ్యంగా మారుతుందనే ఆందోళన స్థానికుల్లో ఉంది..

కృష్ణపట్నం పోర్టు ఒకప్పుడు ఒక వెలుగు వెలిగింది. కంటైనర్ల ద్వార ఎగమతులు, దిగుమతులు, వేలాది మంది కార్మికులు, వందల లారీలు, అప్పడప్పుడు వచ్చివెళ్లే విజల్స్, నెల్లూరు-ముత్తుకూరు రోడ్డుపై ప్రజలు ప్రయాణాలు అంతా ఒక ప్రత్యేకత సంతరించుకుంది. ఆసియాలోనే అతిపెద్ద పోర్టుగా పేరు తెచ్చుకొని, ఎంతో మందికి ఉద్యోగం, ఉపాధి కల్పించింది. ముత్తుకూరు, నెల్లూరు, ఇతర ప్రాంతాలు పోర్టు ద్వారా కొంత అభివృద్ధి సాధించింది. నవయుగ కంపెనీ ఆధ్వర్యంలో బెర్త్‌ల నిర్మాణం, అనేక రకాల భవనాలు, పోర్టు ఆధారంగా కంపెనీలు ఇలా ఒక వెలుగు వెలిగాయి. జిల్లాతోపాటు చుట్టుపక్కల రైతులు పండించిన పంటలు వరి, పత్తి, వంటనూనెలు, గోదుమలు, మిర్చి, గ్రానైట్ అనేక రకాల ఎగుమతులు, దిగుమతులు జరిగాయి. చీమలు పెట్టిన పుట్టలు పాములకు నిలయమైనట్లు 2020 అక్టోబర్‌లో అదాని ఈ పోర్టును దక్కించుకుంది. నవయుగ నుంచి అదానీకి పోర్టు వస్తే ఎంతో అభివృద్ధి చెందుతుందని, కొత్త పరిశ్రమలు వచ్చి వేలాది మందికి ఉపాధి, ఉద్యోగాలు వస్తాయని స్థానిక ప్రజలు ఆనందపడ్డారు. ఇది ఎంతో కాలం మిగలలేదు. కంటైనర్ టెర్మినల్ మూసివేయాలనే ఆలోచనతో కొద్ది కొద్దిగా తగ్గించుకుంటూ వచ్చి ఏడాది జనవరిలో కంటైనర్ టెర్మినల్‌ను పూర్తిగా మూసేశారు. ఇక్కడ పనిచేసే వందలాది కంపెనీలు వెళ్లిపోయాయి. సుమారు 10 వేల మంది ఉపాధి కోల్పోయారు. అదాని వస్తే తమ పరిస్థితులు మారుతాయని భావించిన ఉద్యోగులు, స్థానిక ప్రజలకు అదాని షాక్ ఇచ్చారు. అంచలంచెలుగా ఎదిగిన పోర్టును కభళించారు. చెన్నయ్‌లోని తన సొంతపోర్టు కాటేపల్లి పోర్టును అభివృద్ధి పరుచుకోడానికి ఓ పథకం ప్రకారం కృష్ణపట్నం పోర్టును చంపేస్తున్నారు. ఇది ఇలానే సాగితే పోర్టు ఉనికికే ప్రమాదం జరగనుంది.



సిఇఒను నిలదీస్తున్న అఖిలపక్షపార్టీల నేతలు

సిఇఒ నియంత పోకడలు..!

కృష్ణపట్నం పోర్టుకు నూతన సిఇఒగా గుజరాత్‌కు చెందిన జగదీష్ పటేల్ రెండు నెలల క్రితం బాధ్యతలు తీసుకున్నారు.అప్పటి నుంచి పోర్టు ఓ ప్రత్యేక రాజ్యంగా మారిపోయిందనే ప్రచారం సాగుతోంది. ఇక్కడ నియంతగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. స్థానిక ప్రజలు, ఉద్యోగులు, ఎవరూ ఆయనను కలిసే పరిస్థితులు కనిపించడం లేదు. కేవలం హెచ్ఒడిలతో మాత్రమే మాట్లాడుతారని, ఎవరిని దగ్గరికి రానివ్వరనే ప్రచారం ఉంది. తనను, చూడాలన్నా, కలవాలన్నా సాధ్యం కావడం లేదని అక్కడ పనిచేసే ఉద్యోగులంటున్నారు. సోమవారం స్థానిక ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సిపిఎం, సిపిఐ, బిజెపి, జనసేన నేతలతో కలిసి పోర్టుకు వెళ్లారు. తనను కేవలం ఆరుగురు మాత్రమే కలవాలని ఆంక్షలు పెట్టారు. ఒక్కోపార్టీ నుంచి ఇద్దరం వస్తామని అనుమతి తీసుకోవాల్సి వచ్చింది. ముత్తుకూరు, గోపాలపురం వద్దే ప్రజలను నిలుపుదల చేశారు. సెక్యూరిటీ గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యవహరించారు. మీడియా, ప్రజలను దగ్గరకు రానివ్వలేదు. సిఇఒ, ఆయన సెక్యూరిటీ పోర్టులోనికి అనుమతించలేదు. పోర్టులోపలకు వెళుతోన్న మీడియాను సెక్యూరిటీ నిలిపేసింది. ఎంఎల్ఎ చెప్పినా సెక్యూరిటీ లెక్కచేయకపోవడంతో సోమిరెడ్డి సెక్యూరిటీని పక్కకు తోసేశారు. కొద్దిసేపు ఆందోళన నెలకొంది. సిఇఒ నుంచి అనుమతి ఇవ్వాలంటూ మొండికేశారు. పోర్టు కార్యాలయం వద్దకు వెళ్లిన మీడియాను అనుమతించలేదు. నేతలను ఆపేశారు. సోమిరెడ్డి, అఖిలపక్ష నేతలు వెళ్లారు. వీడియో తీయొద్దంటూ సిఇఒ తన కార్యాలయానికి వెళ్లిపోయారు. అక్కడకు వెళ్లిన సోమిరెడ్డి, సిపిఎం నేత మోహన్‌రావు ఆయనతో వాగ్వాదానికి దిగారు. కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సిఇఒ తీరుపట్ల అఖిలపక్షనేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్దుబాటు చేయడంతో కొద్దిసేపు కంటైనర్ టెర్మినల్ విషయం మాట్లాడి వచ్చారు. పోర్టు ఏర్పాటు నుంచి ఇలాంటి పరిస్థితులు చూడని ఉద్యోగులు, స్థానిక ప్రజలు ముక్కున వేలుసుకున్నారు. పోర్టులో ప్రత్యేక రాజ్యం నడుస్తుందనే ప్రచారం సాగుతోంది. సిఇఒ తీరుపట్ల తీవ్ర నిసనన వ్యక్తమైంది.

వైవి రామిరెడ్డి అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అక్రమ మైనింగ్ కేసులో వైసిపి నేత వైవి రామిరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. రాపూరు ప్రాంతంలోని ఎస్ఎల్‌వి టోన్ క్రషర్ గత కొంత కాలం క్రితం మైనింగ్ అధికారులు సీజ్ చేశారు. ఈనెల 23,24తేదీల్లో సీజ్ చేసిన క్రస్టర్ల నుంచి అక్రమ మైనింగ్ చేశారని తహశీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో క్రషర్ అధినేత వైసిపి నేత వైవి రామిరెడ్డిని సోమవారం రాపూరు పోలీసులు నెల్లూరులో అరెస్టు చేశారు. అక్కడ నుంచి ఆయనను వెంకటగిరి కోర్టుకు తరలించారు. జడ్జి సెలవులో ఉండడంతో సూళ్లూరుపేట జడ్జి ఎదుట హాజరుపరచినట్లు సమాచారం. ఆయనకు రిమాండ్ ఇచ్చినట్లు తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

వలేటివారిపాలెం :ఎదురుగా వస్తున్న లారీ బైక్‌ను ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని వలేటివారి పాలెం -చుండి గ్రామాల మధ్య జాతీయ రహదారిపై సోమారం రాత్రి 9 గంటల సమయంలో జరిగింది. ఈ ప్రమాదంలో అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన బచ్చు పథ్వీరాజ్ (30) అనే యువకుడు మతి చెందాడు. పథ్వీరాజ్ వలేటివారిపాలెం నుంచి బైక్‌పై అయ్యవారిపల్లె వస్తుండగా పామూరు నుంచి కందుకూరు వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో పథ్వీరాజ్ తలకు తీవ్ర గాయం కావడంతో రక్తస్రావమై అక్కడికక్కడే మతి చెందాడు. పథ్వీరాజ్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సథ్వీరాజ్ తల్లిదం డ్రులు, భార్య, పిల్లలు బోరున విలపిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ మరిదినాయుడు పథ్వీరాజ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కంటైనర్ టెర్మినల్ ప్రారంభించాల్సిందే..

అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాడుతాం : సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి



మీడియాతో మాట్లాడుతున్న అఖిపలక్షం నాయకులు

కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ తిరిగి ప్రారంబించాలని ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పోర్టు సిఇఒను డిమాండ్ చేశారు. సోమవారం అఖిలపక్ష పార్టీల నేతలతో కలిసి పోర్టులో సిఇఒ జగదీష్ పటేల్‌ను కలిశారు. సుమారు గంటపాటు వివిధ అంశాలు చర్చిం చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ధనికులైన అదాని కంటైనర్ టెర్మినల్‌నడపలేరా అన్నారు. పది వేల మంది కార్మికులు ఉద్యోగాలు పోయాయని, వేలాది ఎకరాలు ప్రజలు పోర్టు కోసం ఇచ్చారన్నారు. ఇప్పుడు కంటైనర్ పోర్టును చెన్నయ్‌కు తీసుకెళితే చూస్తు ఊరుకోమన్నారు. రైతులు, కార్మికులను కాపాడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో దీనిని ఒప్పుకోమన్నారు. అసెంబ్లీలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించామని గుర్తు చేశారు. తాము కేవలం రైతులు, కార్మికులు, స్థానికులు ప్రయోజనాల కోసమే పోరాటం చేస్తున్నామన్నారు. అందుకే రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయపార్టీలు కలిసి వచ్చాయన్నారు. జిల్లా ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యమన్నారు. సిపిఎం జిల్లా కార్యదిర్శ వర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు మాట్లాడుతూ ఒకప్పుడు పోర్టు నుంచి ప్రజలు పండించిన అనేక పంటలు ఎగుమతి అయ్యాయన్నారు. అనేక వస్తువులు ఇక్కడకు దిగుమతి అయ్యాయన్నారు. కంటైనర్ పోర్టు వెళ్లిపోవడంతో బయట గోదాములు మూతపడ్డాయన్నారు. ఆరు వందల ఏజెన్సీలు మూతపడి, పది వేల మందికి ఉద్యోగం, ఉపాధి పోయిందన్నారు. కోర్ట్ స్టోరేజ్‌లు, గోదాములు మూతపడి, ఉపాధి పోయిందన్నారు. తిరిగి టెర్మినల్ ప్రారంభించాలని, ప్రజలకే కాదని, పోర్టుకు నష్టం జరగుతుందన్నారు. సిఇఒను కలిసిన వారిలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, టిడిపి నేత బొమ్మి సురేంద్ర, సిఐటియు నాయకులు గోగుల శ్రీనివాసులు, సిపిఐ నాయకులు శంకర్ కిషోర్, బిజెపి నాయకులు కె. ఆంజనేయరెడ్డి, రవీంద్రరెడ్డి, టిడిపి నేత ఈదూరు రామోహ్మన్‌రెడ్డి, కోదండరామయ్య, తదితరులన్నారు.

ఆరోగ్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఆరోగ్య హక్కు కోసం చట్టం చేసి అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కమిటీ వినతిపత్రం అందజేసింది. సోమవారం ఈ మేరకు ప్రజారోగ్యవేదిక రాష్ట్ర కమిటీ పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రితో ప్రజారోగ్య వేదిక కమిటీ సభ్యులు ఆరోగ్య చట్ట ప్రాముఖ్యతను వివరించారు.



సత్యకుమార్‌ను కలిసిన ప్రజారోగ్యవేదిక నాయకులు

మంత్రిని కలిసినవారిలో ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంవి రమణయ్య ఉన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కందుకూరు సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న రక్తదాన శిబిరాన్ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సోమ వారం ప్రారంభించారు. మాట్లాడారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసుల్ని గౌరవించడం మన కర్తవ్యంగా ప్రతి పౌరుడు భావించాని ఎంఎల్ఎ సూచిం చారు. అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పది అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. డిఎస్‌పి బాల సుబ్రమణ్యం సిఐ కె వెంకటేశ్వరరావు,ఎస్ఐ సాంబశివయ్య పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

గుడ్లూరు రూరల్ :పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్క రించుకుని నిర్వహించిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛం దంగా రక్తదానం చేసిన పోలీస్ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుడ్లూరు ఎస్.ఐ. వి.వెంకటరావు రక్తదానం చేశారు. ఆయన ఎంఎల్ఎ నుంచి సర్టిఫికెట్ అందుకున్నారు.



గుడ్లూరు ఎస్ఐకి సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంఎల్ఎ

విత్తనాల షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ పరిధిలోని వివిధ ప్రైవేటు విత్తనాల డీలర్ల షాపులను మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి అనసూయ తనిఖీలు సోమవారం నిర్వహిం చారు. ఎడిఎ అనసూయ మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా విత్తన నిల్వ పట్టిక (స్టాక్ బోర్డు) లో పంట పేరు,రకం,స్టాక్ నిల్వ మోతాదు, ధర పొందుపరచాలని, దవీకరించిన విత్తన కంపెనీలు నుండి మాత్రమే కొనుగోలు చేసుకోవాలని సూచించారు. వచ్చిన స్టాకు ను ఎప్పటికప్పుడు స్టాకు రిజిష్టర్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.



గుడ్లూరు : ప్రభుత్వ గుర్తింపు లేని కంపెనీలకు సంబం ధించిన నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎఒ రవికుమార్ విత్తన వ్యాపారులను హెచ్చరిం చారు. గుడ్లూరు మెయిన్ బజార్ లో ఉన్న విత్తనాలు ఎరువులు షాపుల్లో సోమవారం ఆనయన తనిఖీలు చేపట్టారు. సచివాలయం అగ్రి కల్చర్ అధికారులు పాల్గొన్నారు.

30న సిపిఎం మండల మహాసభ

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు, లింగసముద్రం మండలాల ఏరియా మహాసభను జయప్రదం చేయాలని గుడ్లూరు సిపిఎం శాఖా కార్యదర్శులు కొట్టే వెంకయ్య, జి స్టాలిన్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 30వ తేదీన గుడ్లూరు లోని తెట్టు రోడ్డులోని ఓ భవనంలో జరుగుతుందన్నారు. మహాసభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు హాజరవుతారన్నారు.

ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :నెహ్రూ యువ కేంద్ర ఎన్ఎస్ఎస్ కష్ణ చైతన్య డిగ్రీ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో దివాలి విత్ మై భారత్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐలు ఖాదర్ భాషా ,నాగరాజు పాల్గొన్నారు. తొలుత ట్రాఫిక్ మీద అవగాహన కల్పిస్తూ నగరంలో ర్యాలీ నిర్వహించారు.

స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-నెల్లూరు :మహిళా సాధికారతే లక్ష్యంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే స్టాళ్లను ప్రజలంతా సందర్శించి, వారిని ప్రోత్సహించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ ఆకాంక్షించారు. స్థానిక బారా షాహిద్ దర్గా రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన విక్రయ స్టాళ్లను అదనపు కమిషనర్ సోమవారం సందర్శించారు. నగరపాలక సంస్థ టిపిఆర్ఓ బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

సోమశిల హై లెవెల్ కెనాల్

పనులు సత్వరమే పూర్తి చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-మర్రిపాడు : సోమశిల హైలెవల్ కెనాల్ పనులు సత్వరమే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో సిపిఎం 9వ మండల మహాసభ పోలిరెడ్డి, మహమ్మద్ గౌస్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ మహాసభకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆనం సంజీవరెడ్డి సోమశిల హై లెవెల్ కెనాల్ సత్వరమే పూర్తి చేసి మర్రిపాడు, ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట మండలాలను అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం పనులు ప్రారంభించి పూర్తిచేయాలన్నదే ప్రధాన సమస్యగా సిపిఎం తెలియ జేస్తుందన్నారు. మెట్ట ప్రాంత ప్రజలకు సాగు,తాగు నీరు అందించి ఆదుకోవాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జెమిలి ఎన్నికల పేరుతో అధ్యక్షతన పాలన తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుం దన్నారు. ఒకే ఎన్నిక, ఒకే దేశం, ఒకే మతం, ఒకే భాష అనే నినాదంతో సన్నాహాలు చేస్తుందన్నారు. దేశంలో పార్లమెంటు,అసెంబ్లీ, స్థానిక సంస్థలు ఎన్నికలు జరిపేందుకు చూస్తుందని దీనిని అనేక రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. రాబోవు కాలంలో దీనిపై పెద్ద ఎత్తున సిపిఎం ఆందోళన చేపడుతుందని పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీ వక్ఫ్‌బోర్డు భూములలో బిజెపి ఇతరులను కమిటీలో పెట్టాలని చూస్తుందన్నారు. ఆ భూములపై అనేక రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. మైనారిటీలకు సిపిఎం అండగా ఉండి భూములను రక్షిస్తుందని తెలిపారు. బిజెపి ఓ పద్ధతి ప్రకారం వ్యవహరిస్తుందన్నారు. ఓ వైపు స్థానిక సంస్థలను బలహీనపరిచేందుకు చూస్తుందన్నారు. గతంలో పంచాయతీలకు నిధులు ఇచ్చేదని ఇప్పుడు ఇవ్వకుండా జిఎస్‌టి పేరుతో వసూలు చేసిన వాటిని రాష్ట్రాలకు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన కేంద్రంలో బిజెపి మూడోదఫా అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చినా భారతదేశంలో ప్రధాన వృత్తిగా ఉన్న రైతులు వారిపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు, కార్మికులు, యువతీ యువకులు సుఖంగా లేరని అందరూ అనుకునేది వాస్తవం అన్నారు. ప్రధానికి భారతదేశం,పార్లమెంటు ఇల్లు అని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఛీ దరించుకునే ఎక్కువ మెజార్టీ ఇచ్చారన్నారు. యువతీ యువకులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పడంతో అందరూ ఓటేశారన్నారు. చేతి వృత్తుల వారిని ప్రోత్సహించి వాళ్లను నమ్మించి మోసం చేశారన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మండల కార్యదర్శిగా రహంతుల్లా ఎన్నిక

అనంతరం మండల కార్యదర్శిగా ఎస్‌డి రహంతుల్లాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బి రత్తయ్య, జి శ్రీనివాసులు, వి.వీరయ్య, బి సుధాకర్, జి.తిరుపతి, జి.శ్యామలమ్మ, మూలి చిన్న వెంగ య్య, ఎస్ కే ఖాజావలి, భూమన వేముల రెడ్డి, మధులను సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల, ఐద్వా గ్రామ నాయకురాలు ఖాసింబీ, పలు గ్రామ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

రూ. 2 కోట్ల విలువ చేసే భూమికి

రూ. 28 లక్షలు పరిహారం

భూమి కోల్పోయిన రైతుల ఆవేదన

ప్రజాశక్తి - కందుకూరు

జాతీయ రహదారి 167బి విస్తరణలో భాగంగా కందుకూరు- శింగరాయకొండ మధ్య భూములున్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం సబబుగా లేదని, దీనిపై పునః పరిశీలన చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజను కలిసి రైతులు వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో రూ2 కోట్ల వరకు ఉన్న భూమికి ప్రభుత్వం మార్కెట్ వాల్యూ ప్రకారం రూ28 లక్షలు ఇస్తామని ప్రకటించడం సరికాదన్నారు. కందుకూరు- శింగరాయకొండ మధ్యన గల 167బి జాతీయ రహదారికిరువైపులా ఇంజనీరింగ్, బీఈడీ కళాశాలలు, యూనివర్సిటీ, గ్రానైట్, తదితర పరిశ్రమలతో దిన,దినాభివద్ధి చెందుతున్న ఈ రహదారిలో రైతులకిచ్చే నష్టపరిహారం రైతులను ఆర్థికంగా దెబ్బతీసేలా ఉందన్నారు. భూమి కోల్పోయిన రైతుల ఆవేదనను పరిగణలోకి తీసుకొని రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసు కోవాలని రైతులు సబ్ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. స్పందించిన సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ రైతుల విజ్ఞప్తిని కలెక్టర్ దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇదే సమస్యను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు రైతులు విన్నవించగా ప్రకాశం జిల్లా కలెక్టర్ ను కలిసే పని తనకు ఉందని, మీ సమస్యను ఆ జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు బాధిత గ్రామాల రైతులు పేర్కొన్నారు. కందుకూరు, ఒగూరు, పలుకూరు, కనుమళ్ల, తదితర గ్రామాలకు చెందిన రైతులు చేబ్రోలు శ్రీనివాసరావు, కె కష్ణారెడ్డి, ఎస్ వి శ్రావణ సురేఖ, దాచర్ల మల్లికార్జున, కె వరదారెడ్డి, చేబ్రోలు చిన్నమ్మాయి, చేబ్రోలు కోటేశ్వరమ్మ, గంగవరపు వెంకటేశ్వర్లు, కె మల్లికార్జున, సూరం బ్రహ్మాయ్య, డి సుబ్బారావు, సుశీల ఉన్నారు.



సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలపుతున్న రైతులు

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి- నెల్లూరు : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, భూ సర్వే సమస్యలపై అర్జీలు ప్రజల నుండి వస్తున్నాయన్నారు. వచ్చిన అర్జీలను అధికారులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించేందుకు అధికారులు కృషి చేయాలని కార్పొరేషన్ అదనపు కమిషనర్ నందన్ పిలుపు నిచ్చారు. సోమవారం కార్పోరేషన్ కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కార్యక్రమంలో వినతి పత్రాలను స్వీకరించారు.



ఎస్‌పి కార్యాలయంలో ..

ఎస్‌పి కార్యాలయంలో.. ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన .ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదికకు సుమారుగా వంద ఫిర్యాదులు వచ్చాయి. ఎస్‌పి కృష్ణకాంత్, .అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య , డిటిసి, డిఎస్‌పి గిరిధర్ రావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి అర్జీలుస్వీకరించారు.

ప్రజల ఆస్తులు..ప్రయివేటుకు ధారాదత్తం

వైసిపి నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడు భారీ స్కామ్‌కు తెరలేపారని, అధికారంలోకి రాగానే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేటు వ్యక్తులకు కట్టబట్టడానికి సిద్ధమయ్యారన్నారు. ఆసుపత్రులను నిర్వీరం చేశారన్నారు. జగన్ సిఎంగా ఉన్నప్పుడు 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారని, చంద్రబాబు ప్రవేటు వ్యక్తులకు కట్టబెట్టారన్నారు. పేద విద్యార్థులకు మెడికల్ విద్య దూరం చేశారని విమర్శించారు. తన వ్యక్తులకు మాత్రమే వీటిని ఇవ్వడం జరిగిందన్నారు. ఏపిలో ప్రభుత్వ రంగంలో ఎక్కడా పోర్టు రాలేదని, జగన్ వచ్చాక నాలుగు మేజర్ పోర్టులను అభివృద్ధి చేశారన్నారు. 14 సంవత్సరాల చంద్రబాబు కాలంలో 54 పరిశ్రమలు మూసేశారన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థలో పని చేయుచున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నగర పాలక సంస్థలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ మునిసిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలపట్ల నిర్లక్ష్యధోరణి అవలంభిస్తుందని, దానిని విడనాడాలన్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలపై స్పందించి పరిష్కారం చూపని పక్షంలో విధులను బహిష్కరిస్తామన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారాం చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాల్ కార్యాలయాల ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థలో చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారం కాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చాలీచాలని జీతాలతో అధిక వడ్డీల అప్పులతో సతమతమవుతున్న కార్మికులకు ప్రభుత్వ బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎం అశోక్, ఎం శ్రీనివాసులు, జి.కొండమ్మ, వజ్రమ్మ,భారతి,లో కేష్,జి. సురేంద్ర, ముని మోహన్ బాబు, బాలు,సలోమి, చంద్రమ్మ, మేరీ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న దృశ్యం

'విశాఖ ఉక్కు' ప్రయివేటీకరణ ఆపాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు :కూటమి ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు వెంటనే ప్రయివేటీకరణ ప్రక్రియను ఆపాలని, అదేవిధంగా కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక రామచంద్రారెడ్డి భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించింది. ఆ సంఘం జిలా అధ్యక్షులు వెన్ను నరేంద్ర మాట్లాడారు కూటమి ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ కాకుండా అడ్డు కోవాలన్నారు. రాత్రికి రాత్రి విశాఖ ఉక్కు పరిశ్రమంలో పనిచేసేటువంటి కార్మికులకు గేట్ పాసులు రద్దు చేయడం దారుణమన్నారు. నవంబర్ 1న విశాఖలో రాష్ట్ర విద్యార్థి కన్వెన్షన్ వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం, కడప స్టీల్ ప్లాంట్ సాధనకై ఆందోళన జరుగుతుందన్నారు. జయప్రదం చేయాలన్నారు. పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి డి.చరణ్ ,నగర నాయకులు విష్ణు,పవన్, యశ్వంత్,రంజిత్,సోమయ్య,ప్రకాష్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బాణా సంచా విక్రయాలపై అప్రమత్తం

ప్రజాశక్తి-నెల్లూరు :దీపావళి పండుగ సందర్భంగా సంబరాలు నిర్వహించుకొనే సమయంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున నగరపాలక సంస్థ నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బాణాసంచా విక్రయాలను జరపాలని కమిషనర్ సూర్యతేజ పిలుపు నిచ్చారు. సోమ వారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జనసమూహం ఉన్న ప్రదేశాల్లో బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసి విక్రయాలు జరిపితే చర్యలు తీసుకొని, దుకాణాలను తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు.

బాణాసంచా తయారీ కేంద్రాలలో తనిఖీ

జిల్లా వ్యాప్తంగా ఉన్న బాణాసంచా తయారీ కేంద్రాలను, నిల్వ కేంద్రాలను, టపాసుల విక్రయ దుకాణాలను ఎస్‌పి జి.కృష్ణకాంత్ తన సిబ్బంది సహకారంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

ప్రశంసా పత్రాలు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్యశిభిరం, రక్తదానశిభిరంలో పాల్గొని విశేష స్థాయిలో సేవలందించిన పిహెచ్‌పి జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్‌కు, ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్యలకు ఎస్‌పి జి.కృష్ణకాంత్ పోలీసు అమర వీరుల ప్రశంసా పత్రాలు అందజేశారు. సోమవారం ఎస్‌పి ఆధ్వర్యంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నగరంలోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సౌజన్యంతో 13 మంది ప్రముఖ వైద్య నిపుణులచే మెగా ఉచిత వైద్య శిబిరం ను నిర్వహించారు. ఎఎస్పి సిహెచ్ సౌజన్య, పోలీసు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దిపాటి ప్రసాదరావు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాల్లో పరిశీలన



ప్రజాశక్తి-ఉదయగిరి : దీపావళి సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను తహశీల్దార్ ఎం.సుభద్ర, సిఐ వెంకట్రావు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డిలు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణాల లైసెన్స్లు పరిశీలించి దుకాణాల యజమానులకు పలు సూచనలు చేశామన్నారు. దుకాణాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా దుకాణదారులు వద్ద తగు చర్యలు చేపట్టాలన్నారు. అనుమతులు లేకుండా టపాసులు నిల్వలు చేసినా, విక్రయించినా శాఖాపరమైన చర్యలు తప్పవని విక్రయించే ప్రదేశాల్లో నీరు, ఇసుక తప్పని సరిగా నిల్వలు తదితర అగ్నిమాపక సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పండగ జరుగుతున్న సందర్భంలో ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే 112 ఫోన్ నెంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : టపాసుల దుకాణదారులు జాగ్రత్తలు పాటించాలని కావలి డిఎస్పి శ్రీధర్ పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ పరిధిలోని కప్పరాల తిప్ప రోడ్డు పక్కన లేఅవుట్లో ఉన్న సుమంత్ టపాసుల గోడౌన్లను కావలి డి.ఎస్.పి. శ్రీధర్ సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలను దృష్టిలో ఉంచుకొని టపాసులు అమ్మకాలు లేఅవుట్లో వ్యాపారస్తులకు తగు సూచనలు ఇచ్చామన్నారు. ఆయనతోపాటు బిట్రగుంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ బోజ్యా నాయక్, బిట్రగుంట పోలీస్ సిబ్బంది, టపాసుల దుకాణదారులు సుమంత్, నాగేశ్వరరావు తదితరులున్నారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లో ఇన్ఛార్జి తహశీల్దార్ సంధ్య, ఎస్ఐ రాజేష్ టపాకాయల దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. టపాకాయల దుకాణాల యజమానులు తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని సూచించారు. లైసెన్స్ పొందిన దుకాణాల యజమానులు ఫైర్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

3న మంద కృష్ణమాదిగ రాక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ 3వ తేదీన జిల్లా పర్యటనకు వస్తున్నారని, ప్రతిఒక్కరూ ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఎంఎస్పి జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని రాఘవేంద్ర కళ్యాణ మండపంలో ఆత్మకూరు నియోజకవర్గ ఇన్ఛార్జి గడ్డం ఆదినారాయణ మాదిగ నియోజకవర్గ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సి వర్గీకరణపై ఇచ్చిన తీర్పుఅమలు విషయంలో రాష్ట్రాలకి బాధ్యత అప్పగించిన ధర్మాసనం, అమలు చేయడానికి ఆ దిశగా అడుగులు వేస్తున్న మంద కృష్ణమాదిగ రాష్ట్రంలోని అన్ని జిల్లాల పర్యటనల్లో భాగంగా 3న జిల్లా పర్యటనకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఇఎఫ్ రాష్ట్ర నాయకులు వేగూరి వెంకటేశ్వర్లు, ఎంఎస్పి, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ, గంగపట్ల లక్ష్మమ్మ మాదిగ, మాదిగ, ఎంఎంఎస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు వడ్లపల్లి రమణమ్మ మాదిగ, తాటిపర్తి పెంచలయ్య మాదిగ, సిద్ధారపు పెంచలయ్య మాదిగ, నియోజక వర్గంలోని మండల ఇన్ఛార్జులు, దుడ్డు రవిమాదిగ, నల్లపోగు అంకయ్య మాదిగ, చాట్ల ఆనంద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం



ప్రజాశక్తి-కావలి : శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి క్రీడలు అవసరమని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి పట్టణంలోని పుల్లారెడ్డి నగర్లో ప్రైమో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో మొత్తం 20 టీములు పాల్గొనగా, ఏ టీం తో ఏ టీం పోటీ పడాలో ఆయన డ్రా తీశారు. బ్యాట్ పట్టి క్రికెట్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరివీధి ప్రసాద్, దేవరకొండ శ్రీను, భోగ్యం కిషోర్ కుమార్ రెడ్డి, కేతిరెడ్డి విష్ణుతేజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సులు ఏర్పాటు

ప్రజాశక్తి-కావలి : కార్తీక పౌర్ణమి సందర్భంగా కావలి నుండి అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఎపిఎస్ ఆర్టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఈ బస్సులు నవంబర్ 14వ తేదీన ఉదయం కావలిలో బయల్దేరి సాయంత్రం అరుణాచలం చేరుతాయని, గిరిప్రదక్షిణ అనంతరం 15వ తేదీ ఉదయం అరుణాచలంలో బయల్దేరి సాయంత్రానికి కావలికి తిరిగివస్తాయని ఆయన వివరించారు. టికెట్ ధర రూ.1400 మాత్రమే అని, రద్దీ దృష్ట్యా భక్తులు ఈ సీట్లను ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని, రాను పోను టికెట్లు ఆన్లైన్లో సిద్ధంగా ఉన్నాయని డిఎం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9966009395 (అసిస్టెంట్ మేనేజర్) 9493913989 (ట్రాఫిక్ సూపరింటెండెంట్) ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. కావున పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని డిఎం రాపూరు శ్రీనివాసులు కోరారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-బిట్రగుంట : రాష్ట్ర టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల అధ్యక్షులు మలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల టిడిపి కార్యాలయంలో సోమవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ప్రారంభించామని తెలిపారు. టిడిపి కార్యకర్తల కోసం టిడిపి ఏ పని చేస్తుందని, పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవడం వల్ల కార్యకర్తల కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సీనియర్ నాయకులు ఎన్నబత్తిన వెంకటేశ్వర్లు, ఎల్.సుధీర్ బాబు, కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, కాండ్ర రఘురాం నాయుడు, పిలకపాటి వెంకటేశ్వర్లు, నాటకలక భాస్కర్, లక్ష్మయ్య మాదవరావు, భాస్కర్ భాషా, మాక, పేట రఫీ, ఎస్కె రఫీ, ఎస్ఎస్ యాదవ్, జానకి రామయ్య, అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కావలి : మండల పొట్టెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలు, సుఖసంతోషాలతో ప్రజలు విరాజిల్లాలని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి మండలం అన్నగారి పాలెంలోని మండల పొట్టెమ్మ తల్లి దేవత సహిత గంగమ్మ తల్లి కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎంఎల్ఎకు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ స్వాగతం పలికారు. కావలి డిఎస్పి శ్రీధర్ కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మెప్మా బజార్ ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని అర్బన్ హెల్త్ వద్ద సోమవారం మెప్మా బజార్ను మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు ఉపాధి కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలతో వారు స్వయంగా తయారుచేసిన వివిధ రకాల ఉత్పత్తులను ఈ మెప్మా బజార్ ద్వారా విక్రయాలు చేసుకోవచ్చని, ప్రజలకు తక్కువ ధరలకే విక్రయించి కొద్దిపాటి లాభాలు పొంది స్వయం ఉపాధి దిశగా సాగుతారన్నారు. మూడు రోజుల పాటు మెప్మా బజార్ అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలందరూ మెప్మా బజార్ను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్ కోపోలు రమాదేవి, గుండా బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, చంద్రా వెంకటసుబ్బానాయుడు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, సాగర్, మెప్మా సిఒ మాధవి, మెప్మా సూపర్వైజర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆత్మకూరు కమిటీ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో స్థానికంగా ఉండే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మె కాలం 16 రోజుల జీతం చెల్లించాలని, 2017-18 సంవత్సరానికి సంబంధించి ఒక్కో కార్మికుడికి రూ.24వేలు బకాయిలు ఉన్నాయన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామ న్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లా డుతూ మార్చి నెలలోపు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను పరి ష్కారం చేస్తామని హామీనిచ్చారు. కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి ఆత్మ కూరు నాగయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గుర వయ్య, రామయ్య, శీనయ్య, పి.శీనయ్య, చిన్న, వెంకాయమ్మ, కమలమ్మ, గోవింద రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అనుబంధ మున్సిపల్, కార్మికులు సోమవారం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద నుండి ప్రదర్శనగా బయల్దేరి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని అక్కడ కొంతసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ శ్రావణ్ కుమార్కు అర్జీనిచ్చారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మికులు చాలా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని గత సంవత్సరం సమ్మె కాలంలో అప్పటి వైసిపి ప్రభుత్వం కొన్ని ఒప్పందాలను అంగీకరించిందని, అప్పటి మినిట్స్ ఒప్పందాలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని, అలాగే పట్టణాల్లో పనిచేస్తున్న కార్మికులకు పని ముట్లు, రక్షణ పరికరాలు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. డైలీ కార్మికులు తక్కువ జీతాలతో సంవత్సరాల తరబడి పనులు చేస్తున్నప్పటికీ కార్మికులను ఆప్కాస్లో చేర్చ లేదన్నారు. డైలీ కార్మికులకు ప్రతినెలా జీతం చెల్లించడం లేదని ప్రమాదవశాత్తూ మరణించినా కార్మికులకు ప్రభుత్వం నుండి సహాయం అందడం లేదని పట్టణాల విస్తరణ మేరకు కార్మికులను పెంచాల్సి ఉందని ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, యూనియన్ నాయకులు తురక శీనయ్య, కె.బాబు, బిరదల మహేష్, ఎం.పోలయ్య, ఒంగోలు రమేష్, పి జేమ్స్ మహిళా నాయకులు పరుసు చిన్నమ్మ, పల్లె పాటీ అనిత, లక్ష్మీకాంతమ్మ, కార్మికులున్నారు.



కావలిలో..

సబ్సిడీలను బ్యాంకుల్లో జమ చేయొద్దు

ప్రజాశక్తి-కావలి

గ్యాస్ సబ్సిడీలను బ్యాంకులలో జమ చేయవద్దని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్డిఒ కార్యాలయంలో గ్రీవెన్స్డే సందర్భంగా ఆర్డిఒ వంశీకృష్ణకు వినతిపత్రం ఇచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ దీపావళి పండుగ నుండి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు తెల్లరేషన్ కార్డుదారులకు ఉచితంగా ఇవ్వడం మంచిది అయినప్పటికీ, దానికి వచ్చే సబ్సిడీ బ్యాంక్లలో జమచేయడం వల్ల పేదవారు ఆ బ్యాంక్ ట్రాన్సాక్షన్స్ లేకపోవడం, మినిమమ్ బ్యాలెన్స్ లేక పోవడం బ్యాంక్ వ్యవహారాలలో లావాదేవీలు జరపక పోవడం వల్ల వివిధ కారణాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పేదవారి డబ్బులు బ్యాంక్లు గుంజుకుంటున్నాయని తెలిపారు. కంప్యూటర్ కట్ చేస్తుందని బ్యాంక్ అధికారులు తెలియజేస్తున్నారని తమకు ఏమీ సంబంధం లేదని బ్యాంక్ అధికారులు చెబుతున్నారని తెలిపారు. గతంలో కూడా వృద్ధాప్య, వికలాంగ ఫించన్ బ్యాంక్లలో జమ చేయడం వల్ల ఆరువేల పింఛన్ గానూ రూ.1500 ఇచ్చారని తెలిపారు. ఆ విధంగా రూ.400కోట్లు వృద్ధాప్య పింఛన్ జమ చేశారని తెలిపారు. వివిధ కారణాలతో పేదవారి డబ్బులు బ్యాంక్ వారు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. సబ్సిడీ డబ్బులను సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇవ్వాలని తెలిపారు. ఆత్మకూరి వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసులు, మోహన్రావు, అంచిపాక వేణు, చెరుకూరి జనార్ధన్, అనేక మంది పాల్గొన్నారు.



ఆర్డిఒకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ మల్లి

వ్యాసరచన పోటీలు



ప్రజాశక్తి-కావలి : పోలీస్ అమర వీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం 2 గంటలకు ఎస్పి ఆదేశాల మేరకు కావలి మండలం, సిరిపురంలోని గ్లోబల్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో సోమవారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కావలి రూరల్ సి.ఐ. రాజేశ్వరరావు, ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డులో బోర్డు పరిధిలోని పొగాకు రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిపల్లి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పొగాకు పంట పెరుగుతుందని, పొగాకు రైతులు పొగాకు బోర్డు ఇచ్చిన పరిమితి మేరకు పొగాకు పండించాలని, అధిక ధరలకు బ్యారను కౌలుకు తీసుకోవద్దని నాణ్యమైన పొగాకు పంటను పండించాలని తెలియజేశారు. కె.వి.కె.శాస్త్రవేత్త ప్రసాద్బాబు మాట్లాడుతూ పెసర, మినుము, శనగ, మరియు కంది పంటలలో కొత్త వంగడాలు ఉన్నాయని, అవి పలురకాల వైరస్లను, వ్యాధులను తట్టుకునే విధంగా ఉన్నాయని, అధిక గిట్టుబాటు ధరలు లభిస్తున్నాయని, కావున రైతులు పొగాకు పంటను తగ్గించుకొని ప్రత్యామ్నాయ పంటలు వేయాలని తెలియజేశారు. మర్రిపాడు అగ్రికల్చర్ అధికారి రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు జొన్నలో ఎన్.టి.జె.-5 రకం మంచి మద్దతు ధర లభిస్తుందని, నువ్వులలో వైఎల్ఎం 66 (శారద) రకం, శనగలు జె జి -11 సబ్సిడీతో అందుబాట్లులో ఉంటాయిని మంచి మద్దతు ధర లభిస్తుందిని తెలియజేశారు. కె.వి.కె శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రికోడేర్మ, సుడోమోనస్ వంటి జీవ సిలింద్ర నాసికాలు వాడినట్లు అయితే పంటలో వ్యాధులు తగ్గుతాయిని, అదే విధంగా జీవన ఎరువులైన పి.ఎస్.బి. కె.ఎస్.బి వాడితే భూమిలో ఉన్న భాస్వరం, పొటాషియం మొక్కలకు అందిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో బోర్డ్ సిబ్బంది, నాయకులు, రైతులున్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు పట్టణంలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల షాపులను సహాయ వ్యవసాయ సంచాలకులు నెల్లూరు వారు ఎన్.శ్రీనివాసులు షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలు స్టాక్ రిజిస్ట్రార్, బిల్లు పుస్తకాలు, బిల్లులను, పురుగుమందులు, విత్తనాల స్టాకును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీనివాసులు మాట్లాడుతూ రైతు సోదరులు విత్తనాలను డీలర్ వద్దనే తీసుకోవాలని, విత్తన మొలక శాతం పరీక్షించుకొని నారు కోసం చల్లుకోవాల్సిందిగా తెలియజేశారు. విత్తనాలు కొన్నప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాల్సిందిగా, విత్తనాల మొలకలు సరిగ్గా లేనప్పుడు స్థానిక వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలియజేశారు. రైతులు కేఎన్ఎం 16 38, ఆర్ఎన్ఆర్ 15048 వరి విత్తనాలను నవంబర్ 15వ తేదీ తర్వాతనే నారుమడి పోసుకోవాల్సిందిగా తెలియజేశారు. విత్తన లైసెన్స్ లేకుండా సరైన పత్రాలు లేకుండా ఎవరైనా విత్తనాల విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. వారివెంట ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు ఉన్నారు.

వెలుగొండ ప్రాజెక్టు నెరవేరేనా..!

ప్రజాశక్తి-ఉదయగిరి

ఇప్పటికైనా వెలుగొండ ప్రాజెక్టు కల సాకారమయ్యేనా అని వెలుగొండ సాధన సమితి నాయకులు డాక్టర్ శ్యామ్ప్రసాద్, పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక పుచ్చులపల్లి సుందరయ్య భవనంలో వారు సమావేశం నిర్వహించారు. వెలుగొండ సాధన సమితి ఆధ్వర్యంలో కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించిన నాయకులు వెలుగొండ ప్రాజెక్టు సొరంగ నిర్మాణ పనులను పరిశీలించి ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి షేక్.దస్తగిరి అహ్మద్, రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడారు. వెలుగొండ్ల ప్రాజెక్టు వెనుకబడిన ప్రాంతాలకు జీవనాడి అని ఈ దుర్భిక్ష ప్రాంతాలన్నీ బాగుపడాలంటే వెలుగొండ నీరు ఒక్కటే శరణ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉదయగిరి, కనిగిరి, మార్కాపురం, దర్శి, పొదిలి ఈ ప్రాంతాలు ఉన్నాయని పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణకు గురైన ప్రాంతమని ఇక్కడ అభివృద్ధి శూన్యమన్నారు. వర్షాలు పడితే గానీ ఇక్కడ పంటలు పండవని కనీసం మంచినీళ్లు కూడా దొరికే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా ఎపి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టుపై శ్రద్ధ వహించి రానున్న బడ్జెట్లో ఈ ప్రాజెక్టుకు నిధులను విడుదల చేసి త్వరగా కొరవ ఉన్న పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. చరిత్రలో తీర ప్రాంతంలోనే నాగరికత వెల్లివిడిసిందని నీరు ఎక్కడ ఉంటే అక్కడ ప్రజలు నివాసయోగ్యంగా ఎంచుకున్నారని, కాబట్టి ఉదయగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వెలుగొండ ప్రాజెక్టు నీళ్లు పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ ద్వారా గండిపాలెం రిజర్వాయర్కు తద్వారా కాలువల ద్వారా సీతారాంపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు, మర్రిపాడు మండలాలకు వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం తక్షణమే రూ.4వేల కోట్లను విడుదల చేసి వెలుగొండ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి రాబోయే బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టుకు నిధులను విడుదల చేయించుకోవాలని దానికి ప్రజలు చైతన్య వంతులై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావాలని ప్రజలు ఉద్యమించాలని కోరారు. ముఖ్యంగా అనేకమంది నాయకులు పార్టీలకతీతంగా పోరాటాలు చేయబట్టే వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభమైందని కాబట్టి ప్రజలందరూ ఉద్యమించాలని అతి త్వరలో గ్రామాలన్ని తిరిగి వెలుగొండ సాధన సమితి ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫద్స్ స్వచ్ఛంద సంస్థ నాయకులు రమణయ్య, బండగానిపల్లి ఎంపిటిసి కాకు విజయ, సుజాత, మస్తాన్ రెడ్డి పాల్గొన్నారు.




మాట్లాడుతున్న నాయకులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద నుండి ఆర్డిఒ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డిఒ వంశీకృష్ణకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.హర్ష, కావలి పట్టణ కార్యదర్శి ఉదయ్కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. పెండింగ్లో ఉన్న కోట్ల రూపాయల విద్య దీవెన - వసతి దీవెన, వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. తల్లికి వందనం పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ అమలపై స్పష్టత ఇవ్వాలన్నారు. జిఒ నెంబర్ 77 రద్దుచేసి, పిజి చదివే విద్యార్థులందరికే ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపజేయాలన్నారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్కు సొంత భవనాలు కేటాయించాలన్నారు. డిగ్రీలో మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.జీవన్, కావలి కమిటీ సహాయ కార్యదర్శి వి.మోక్షిత్సాయి, సభ్యులు లోకేష్, భాను, సన్నీ, అరుణ్, షేక్. నాయబ్ రసూల్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్డిఒకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కబడ్డీ పోటీలకు నీలవేణి ఎంపిక

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కె.నీలవేణి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఎంపికైందని సోమవారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కె.శివజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివజ్యోతి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి గ్రామంలో అక్టోబర్ 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు జరిగే అండర్-17 విభాగంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పదో తరగతి చదువుతున్న కె.నీలవేణి పాల్గొంటున్నారని తెలిపారు. విద్యార్థికి రాష్ట్రస్థాయి పోటీకి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.కె.ఖాదర్ హుస్సేన్కు పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

స్థల పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట

విజయవాడ డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే అధికారులు రొటీన్ ఓవర్ హాలింగ్ ఆర్ఒహెచ్ ఏర్పాటుకు స్థల పరిశీలన సోమవారం చేశారు. గూడ్స్ వ్యాగన్ రిపేర్లు వాటి పనితీరు మెరుగుపరిచే ఆర్ఒ హెచ్ షెడ్ నిర్మాణానికి రైల్వే అధికారులు కార్యరూపం దాల్చేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. అందుకు అవసరమైన భూసేకరణ చేసేందుకు బిట్రగుంట్లలోని రైల్వే స్థలాన్ని పరిశీలించారు.

పోలీస్ చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు



పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రఘునాథ్ పోలీస్ విధివిధానాలు అమలు చేస్తున్న రికార్డులు, పోలీస్ స్టేషన్లో ఉన్న పరికరాల వినియోగం, వాటి ప్రాముఖ్యత ఏవైనా ప్రమాదాలు సంభవిస్తే పోలీసులకు ఎలా సమాచారం ఇవ్వాలనే వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణయ్య, కానిస్టేబుల్ లోకసాని ప్రసాద్, చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.



కూచిపూడి పోటీలకు లిఖిత ఎంపిక

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ నివాసులు ఆటోడ్రైవర్ సురేంద్ర కుమార్తె గంగపట్నం లిఖిత సౌత్ ఇండియా లెవల్ కూచిపూడి డ్యాన్స్ పోటీలకు ఎంపికైన సందర్భంగా సోమవారం ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు. తుపాన్ నగర్లోని సంయుక్త నృత్య కళా నిలయంలో విశ్రాంత బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్, విశ్రాంత లెక్చరర్ ఎంవిఎన్ ప్రసాద రావు అభినందన సభ ఏర్పాటు చేసి లిఖితను సన్మానించి అభినందించారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-అనంతసాగరం : ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతసాగరం మండల కేంద్రంలో సచివాలయాల ఉద్యోగులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ గ్రామ మండలస్థాయి అధికారులు ప్రజల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో భాగస్వాములై సహకరించాలన్నారు. స్థానిక సంస్థల పదవీకాలం 18నెలల్లో ముగుస్తున్నందున గ్రామాల అభివృద్ధికి కలసి రావాలన్నారు. అందరూ కూడా అభివృద్ధి పనుల్లో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి పిలుపునిచ్చారు. సచివాలయాల ఉద్యోగులందరూ తమకిచ్చిన ప్రొఫార్మా మేరకు గ్రామాల్లోని కుటుంబ సభ్యుల సమస్యలు, గ్రామాల్లో అవసరమైన పనులను నమోదు చేయాలని సూచించారు. ప్రజలు అందించిన అర్జీలపై అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రత్యేకంగా ఈ విషయమై సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. అనంతసాగరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సుమారు 1400 పైగా అర్జీలు వచ్చాయని, ప్రతి అర్జీని బాధ్యతగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. అన్ని గ్రామాల్లో సుమారు రూ.10కోట్లతో 198 పనులను మొదలు పెట్టేందుకు చర్యలు చేపట్టామని, సోమశిలలో రూ.15లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. మార్చి నాటికి పంచాయతీ రాజ్, ఆర్అండ్బి రహదారులను గుంటలు లేని రహదారులుగా మారుస్తామన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థికసాయం అందించి అండగా ఉంటున్నామన్నారు. 6 మండలాలకు చెందిన 22మంది లబ్ధిదారులకు రూ.17.73 లక్షలు విలువైన చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో ఆత్మకూరు ఆర్డిఒ పావని, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, తహశీల్దార్ సుధీర్, జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు, మెట్టుకూరు ధనుంజయరెడ్డి, సునీత, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఘాట్ రోడ్డు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి :



దుర్గం పర్యాటక కేంద్రంగా బండగానిపల్లి ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఉదయగిరి దుర్గంను బండగానిపల్లి ఘాట్ రోడ్డు మార్గంను పురావస్తు శాఖ అధికారులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి మండల నాయకులతో పరిశీలన చేశారు. సోమవారం స్థానిక దుర్గం విజయనగర రాజు శ్రీకృష్ణ దేవరాయల నిర్మించిన పురాతన కట్టడాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ అలనాటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ దుర్గం పరిధిలో ఉన్న ఆలయాలు అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. దుర్గంకు మహర్దశ రాబోతుందని అందులో భాగంగా ఎంఎల్ఎ ఆదేశాల మేరకు పురావస్తు అధికారులు, ఆర్ అండ్ బి డిఇ మదన్ కుమార్, ఎఇ మస్తాన్ రావు, టిడిపి మండల నాయకులతో దుర్గం పరిధిలోని ఆలయాలు దుర్గంను పరిశీలించామన్నారు. పురావస్తు శాఖ అధికారులు టిడిపి నాయకులు ఓబులురెడ్డి, నారాయణ రెడ్డి, గంగాధర్, ప్రసాద్, వెంగళరావు, రామ్మోహన్ రెడ్డి తదితరులున్నారు.

మద్యం షాపును తొలగించాలి

ప్రజాశక్తి-కావలి :




నిబంధనలకు వ్యతిరేకంగా జనావాసాల సమీపంలో పెట్టిన ప్రయివేట్, మద్యం దుకాణాలను తక్షణమే తొలగించాలని ఎపి ప్రజా సంఘాల పోరాట కమిటీ విజ్ఞప్తి చేసింది. సోమవారం ప్రజా సమస్యల విజ్ఞప్తి "గ్రీవెన్స్ డే" సందర్భంగా ఎపి ప్రజాసంఘాల పోరాటకమిటీ ఆర్.డి.ఒ. ఆఫీస్లో జరిగిన ప్రజా సమస్యల విజ్ఞప్తి దినం కార్యక్రమంలో వినతిపత్రం అందజేసింది. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం విధానం ప్రకారం కావలి పట్టణంలో ఆర్టిసి బస్టాండ్కు ఎదురుగా అన్నపూర్ణ హోల్సేల్ వస్త్ర వ్యాపార సముదాయం పక్కన, గణేష్ విగ్రహానికి అడుగుదూరంలో, ప్రయివేట్ ట్రావెల్స్ ఆగే ప్రదేశం వద్ద, 'బాహుబలి ' మద్యం షాప్ ,జనసమ్మర్ధం ఉండే తుమ్మలపెంటరోడ్డు సెంటర్, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మద్యం షాపులకు వచ్చి మందు బాబులు వస్త్రాలను కొనేందుకు వచ్చే స్త్రీలను, బస్సులు ఎక్కి దిగే మహిళా ప్రయాణీకులను, డైలీ ట్రావెల్ చేసి గ్రామాల నుండి పట్టణ విద్యాలయాల్లో చదువుకునేందుకు వచ్చే విద్యార్థినులను, చిరు మహిళా వ్యాపారులను షాప్ వద్దే మద్యం తాగే ఏర్పాటు కూడా చేసి ఉండటంతో వారిని భౌతికం గా దుస్తులు లాగి, మాన సికంగా అసభ్యకర మాటలు మాట్లాడి వేధిస్తున్నారని తెలియ జేశారు. మహిళలకు, విద్యార్థినులకు ఇలాంటి ఎలాంటి వేధింపులు కలగకుండా, ఆయా మద్యం షాపులను అక్కడి నుండి తక్షణం ఎత్తివేసి, వేరొక చోటెక్కడైనా దూరంగా నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకునే విధంగా కఠిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ విజ్ఞప్తిని ముఖ్యమంత్రికి, హోం మినిస్టర్కు, ఎక్సైజ్ మినిస్టర్కు, ఎంఎల్ఎకు, కలెక్టర్కు, జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్కు, రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించాలని, కావలి ఎక్సైజ్ పోలీసులకు, కావలి డిఎస్పికి అందజేయాలని కమిటీ నిర్ణయించిందన్నారు. ఎన్.రవి నాయుడు, సి.శారద, టి.లక్ష్మి, డి.మురళి, కె.అరవిందబాబు, కె.సూర్య, ఎస్.మల్లి, తదితరులు పాల్గొన్నారు.

దర్జాగా పంచాయతీ దొరువు కబ్జా..!

-పట్టించుకోని అధికారులు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎంతో విలువైన భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. ఆక్రమణల చెర నుంచి ప్రభుత్వ భూములను విడిపించాల్సిన అధికారులు అందుకు భిన్నంగా మౌన వ్రతం పాటిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడతోంది. ఆక్రమణల పర్వంపై అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. మండలంలోని కోడూరు బిట్ -1 రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెం 1105లో 2 ఎకరాలు 20 సెంట్ల పంచాయతీ దొరువు అక్రమణకు గురైంది. ఈ భూమి వెబ్ లాండ్ అడంగల్, డైగ్లాట్ లలో పోరంబోకు దొరువుగా పేర్కొని ఉంది. అంతేకాకుండా ఈ మేరకు రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉంది. అదే ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ భూమిని దర్జాగా ఆక్రమించి చదును చేసి వ్యవసాయ సాగుబడి చేస్తున్నారు. స్థానికులు దొరువు



ఆక్రమణ సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామ ప్రజలు మండి పడుతున్నారు. ఎంతో విలువ కలిగిన దొరువు అక్రమణతో పంచాయతీకి భారీ మొత్తంలో నష్టం కూడా వాటిల్లుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ దొరువులో నీటిని కొత్త కోడూరు గ్రామానికి చెందిన ప్రజలు ఖర్మ కాండలు చేసుకునే ఒదుకు, రజకులు దుస్తులు ఉతికేం దుకు, అదేవిధంగా వేస వికాలంలో పశువులు తాగేందుకు వాడుకునే వారు. ఈ దొరువు అక్రమణకు గురికావడంతో మూగజీ వాలకు తాగేందుకు నీరు దొరక్క అల్లాడిపో తున్నాయి. అంతేకాకుండా అటు ఖర్మకాం డలు విషయంలో ప్రజలు, ఇటు రజకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. పంచాయతీకి చెందిన ఈ దొరువు ఆక్రమణ పట్ల సంబంధిత శాఖల అధికారులు మౌనవ్రతం పాటిస్తుం డడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ ఉన్న తాధికారులు జో క్యం చేసుకొని యుద్ధప్రాతి పదికన చర్యలు తీసుకొని, ఆ క్రమణ చెర నుంచి పంచాయతీ దొరువును విడిపించి, పూడిక తీ యించి గ్రామస్తులకు, ముఖ్యంగా పశువుల దాహం తీరేందుకు ఉపయోగ పడేలా చూడాలని గ్రామ స్తులు కోరుతు న్నారు. లేకపోతే ఆందోళన చేపడతామ ని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

మంగళకట్టవాసుల నిరసన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళకట్ట వాసులు సోమవారం నిరసన చేపట్టారు. వివరాలలోకి వెళితే.. స్థానిక గాంధీనగర్ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలలో నివసిస్తున్న పందుల పెంపకం దారులను ఆ ప్రాంతం నుంచి తరలించేందుకు నగర పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పందుల పెంపకదారులకు మంగళ కట్ట ప్రాంతంలో, మలిదేవి కాలువ కట్టపై ఉండేందుకు అధికారులు భేషరతు స్థలాలు కేటాయించారు. పందుల పెంపకం దారులు తమ ప్రాంతానికి వస్తే తాము వారి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని శాంతి భద్రతల సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని అక్కడ ప్రజలు వారిని అడ్డుకున్నారు. ఆ ప్రాంత గిరిజనులు పనుల నిమిత్తం బయటకు వెళితే ఆ సమయంలో అక్కడ నివసిస్తున్న నాలుగు కుటుంబాల పందుల పెంపకం దారులు



పోలీసులతో మాట్లాడుతున్న దృశ్యం

దొంగతనాలకు పాల్పడుతున్నారని, ఆడవారిపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఒకరినైతే పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం కూడా జరిగిందని ఆ ప్రాంత గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నాలుగు కుటుంబాలకు కొత్తగా వీరు తోడైతే వారి ఆగడాలు, అరాచకాలు ఎక్కువ అవుతాయని ఆ ప్రాంత మహిళలు మండిపడ్డారు. మళిదేవి కాలువ కట్టముందు గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ లబ్ధిదారులు కొన్ని కుటుంబాలు నివాసం ఉంటున్నారు. అక్కడే బాలికల ప్రభుత్వ పాఠశాల కలదు. పందుల పెంపకం దారులు ఇక్కడ స్థిరపడితే అక్కడ కుటుంబాలకు పాఠశాలకు వచ్చే బాలికలకు రక్షణ ఉండదని అక్కడ వారు వాపోతున్నారు. ఈ విషయమై మండల తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లతో టిడిపి సీనియర్ నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి ఆయనతో పాటు మరికొందరు చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యేతో ప్రశాంతి రెడ్డితో, స్థానిక నగర పంచాయతీ అధికారులతో చర్చించి పందుల పెంపకం దారుల అందరికీ ఒకే చోట నివేశ స్థలాలు ఏర్పాటు చేసే దిశగా చూస్తామన్నారు. అనంతరం మలి దేవి, మంగళ కట్ట ప్రాంత ప్రజలు వైఎస్ఆర్ సెంటర్‌లో వాహన రాకపోకలను అడ్డుకొని ధర్నా చేపట్టారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని వాహానాలను అడ్డుకోవడం సబబు కాదని తెలియజేసి వారిని పంపారు.

ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ టెస్టులు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం కోవూరు నియోజకవర్గ శాసనస భ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో 35 సంవత్సరాల నిండిన మహిళలందరికీ ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సముకుల శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గాన్ని కేన్సర్ రహితంగా చేయడమే లక్ష్యంగా వి పి ఆర్ ఫౌండేషన్



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

తిరుపతి వైద్యులుచే నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగప ర్చుకోవాలన్నారు. 35 సంవత్సరాలు నిండిన మహిళలు ప్రాథమిక దశలో కేన్సర్‌ను గుర్తిస్తే వ్యాధిని నయం చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కేన్సర్ టెస్టులు చేయించుకున్న మహిళలు వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే తిరుపతిలోని సిమ్స్ ఆసుపత్రిలో టిటిడి వారి ప్రాణదాన ట్రస్టు ద్వారా ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాసులు రెడ్డి, బెజవాడవంశీ రెడ్డి, చముకుల కృష్ణ చైతన్య, సత్తివోలు సత్యం రెడ్డి, చలంచర్ల కామేశ్వరమ్మ, నక్క సాయి, సుబ్రహ్మణ్యం, వెంకట రమణయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-వెంకటాచలం

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కరరావు సోమవారం మధ్యాహ్నం డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ (రెగ్యులర్, సప్లిమెంటరీ) పరీక్షలు జరుగుతున్న సమయంలో విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలైన విడవలూరు, కోవూరు డిగ్రీ కళాశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ఆయన పరీక్షా కేంద్రాల్లోని అధ్యాపకులతో మాట్లాడి, పరీక్షా నిబంధనలు పాటించడంలో వారి దృష్టి, విద్యార్థుల హాజరు, ప్రశాంత వాతావరణం వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కరరావు మాట్లాడు తూ, "పరీక్షల ప్రామాణికతను కాపాడేం దుకు, విద్యార్థులకు సరైన పరీక్షా వాతావరణాన్ని అందించేందుకు విశ్వవిద్యాలయం అంకిత భావంతో కృషి చేస్తోందన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ఎస్‌కె సికిందర్

పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

ప్రజాశక్తి-కోవూరు

ప్రభుత్వ కళాశాలలో చదివే పిల్లలపట్ల వారి తల్లి తండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోవూరు టిఎన్‌సి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌కె సికిందర్ కోరారు. కళాశాల ఆవరణంలో సోమవారం తల్లితండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి దాదాపు 100మంది తల్లి దండ్రులు హాజరయ్యారు. విద్యార్థల ప్రగతిని సంబంధిత క్లాస్ టీచర్‌తో విద్యార్థితో పాటు వారి తల్లి తండ్రులకు పలుసూచనలు వ్యక్తి గతంగా ఇవ్వడం జరిగింది. విద్యార్థి పురోగతి హాజరు శాతం, బలాలు, బలహీనతలు, ప్రతి సబ్జెక్ట్ వారిగా అధ్యాపకులతో చర్చించా మన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటలవరకు కళాశాల ఉంటుందన్నారు . మీరు మీ బిడ్డను ప్రతిరోజూ కళాశాలకు పంపండి వాళ్ళ పాస్ అయ్యే విధంగా చూస్తామన్నారు. అలా పాస్ కాకపోతే వారికీ తాను వ్యక్తి గతంగా ఒక లక్ష రూపాయలు ఇస్తామన్నారు. తప్పకుండ మా బిడ్డలను క్రమం తప్పకుండా కళాశాలకు పంపుతా మని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు తల్లి తండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

కరెంటు అంతరాయంతో అవస్థలు

ప్రజాశక్తి-విడవలూరు

మండలంలో కరెంటు కోతలు అధికంగా ఉండడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవిం చుకున్నా ఫలితం శూన్యం. కొన్ని గ్రామాలలో పగలు రాత్రి తేడా లేకుండా కరెంటుకు అంతరాయం కలగడంతో రాత్రి సమయంలో విద్యార్థుల చదువులకు రోడ్డుపై విషపురుగులు తిరుగుతుండడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాలు పడి దోమలు విజృంభిపిస్తుండడంతో దానికి తోడు రాత్రి సమయంలో కరెంటు కోతలతో జనం విసుగు పోతున్నారు. అధికారులు స్పందించి నాణ్యమైన కరెంటును రైతులకు ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

విద్యుత్ ఛార్జీలు పెంచొద్దని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-వెంకటాచలం

విద్యుత్ ఛార్జీలు పెంచొద్దని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తహశీల్దా ర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రూ అప్ ఛార్జీలపేరిట కరెంట్ బిల్లులు పెంచే దానికి ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రంలో సిపిఎం నాయకత్వన ధర్నా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తలారి తలారి దానం, ఓడూరు వెంకటకృష్ణయ్య, చెంచురామయ్య, పొట్టే పాలెం సుధాకర్, షేక్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రధానోపాద్యాయురాలు

విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కృష్ణపట్నం ఉన్నత పాఠశాలలో అదాని ఫౌండేషన్ తో పాటు అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ 5 ఎస్ నిర్వహణ కాన్సెప్ట్‌పై సోమవారం శిక్షణ సమావేశం నిర్వహిం చింది. పాఠశాలలోని 8నుంచి పదవ తరగతి వరకు 30 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. పనిచేసే ప్రాంతం పరిశుభ్రంగా ఉంచడం గురించి తెలుసుకున్నారు. ఇది మానవ జీవిత భద్రతకు దారి తీస్తుంది. కాన్సెప్ట్‌ను అనుసరించి పని ప్రదేశంలో ఏర్పాటు చేసిన వస్తువుల ద్వారా కార్యకలాపాలను నిర్వహించ డంలో సమయాన్ని ఆదా చేస్తుంది. కా ర్యక్రమంలో ఏకెపిఎల్ ఉద్యోగులు, వింగ్ కమాండర్ వివేక్ నారాయణ్, డిజిఎం ప్రాజెక్ట్, హార్టికల్చర్ డిపార్ట్ మెంట్ నుంచి సలీల్ శ్రీవాస్తవ, శిక్ష ణకు రిసోర్స్ పర్సన్ సంద్రతో పాటు, జెడ్‌పి ప్రధానోపాధ్యాయురాలు, పి.సరళ ఉమా, అరుణ్ పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది

ప్రజాశక్తి-కోవూరు

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగానే సోమవారం కోవూరు తాలుకా ప్రాంగ ణం లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో



మాట్లాడుతున్న ఎస్‌ఐ రంగనాథ్‌గౌడ్

కోవూరు సామాజిక ఆరో గ్యకేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ విజేత పాల్గొని మాట్లా డారు. రక్తదానం చేయ డం ప్రతిఒక్కరూ సామా జిక బాధ్యతగా భావించా లన్నారు అనంతరం ఎస్ఐ రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ రోజు పలు రహదారులపై ఏదొక ప్రమాదం జరుగుతూనే ఉందన్నారు. కళ్లముందు ఎంతో మంది క్షతగాత్రుల రక్తం పోతుందన్నారు. ఆసమయంలో రక్తం సమయానికి దొరకక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అటువంటి వాటిని నియంత్రించేందుకు ఈరక్తదాన శిబిరాలు ఎంత గానో ఉపయోగాపడతా యన్నారు. కార్యక్రమంలో వైద్యులు వెంకటి చలపతి గౌడ్, సలాఉద్దీన్, సామాజిక కార్యకర్త రక్తదాత దేవిరెడ్డి సురేష్ రెడ్డి, ఎఎస్ఐ సత్యం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.